# విషయసూచిక.


| విషయము. | పుట. |
|---|---|
| **పీఠిక.** | |
| షష్ఠ్యంతములు ... | 15 |
| **ప్రథమాశ్వాసము.** | |
| కథాప్రారంభము ... | 16 |
| అయోధ్యాపురవర్ణనము ... | ,, |
| పుష్పలావికాదివర్ణనము ... | 19 |
| అయోధ్యాధిపదశరథవర్ణనము ... | 21 |
| వసంతఋతువర్ణనము ... | ,, |
| దశరథుఁడు భార్యలతో వనవిహారము సల్పుట ... | 23 |
| పుష్పాపచయకేళీవర్ణనము ... | 25 |
| జలక్రీడావర్ణనము ... | 26 |
| **ద్వితీయాశ్వాసము.** | |
| దశరథుకడకుఁ జెంచు లేతెంచుట | 28 |
| దశరథుని మృగయావిహారము ... | 29 |
| దశరథుఁడు గజభ్రాంతిచే ఋషిపుత్త్రుం గూల్చుట ... | 31 |
| దశరథునిశాపప్రాప్తి ... | 33 |
| దశరథుఁడు సంతానములేమిం జింతిల్లుట | 34 |
| దశరథుఁడు ఋష్యశృంగుఁ దోడ్తేర వేశ్యలం బంపుట ... | 35 |
| వేశ్యావనవిహారవర్ణనము ... | 37 |
| వేశ్యలుదమచాతుర్యంబున ఋష్యశృంగుని వశపఱచుకొనుట ... | 36 |
| **తృతీయాశ్వాసము.** | |
| వేశ్యలు ఋష్యశృంగు నయోధ్యకుఁ దోడ్తెచ్చుట ... | 43 |
| దశరథుఁడు శాంతాయుతుఁడగు ఋష్యశృంగుఁ బూజించుట. ... | 44 |
| పుత్త్రకామేష్టి ... | ,, |
| సురలు వైకుంఠమున కేగుట ... | 45 |
| సురలు శ్రీమన్నారాయణు సేవించి స్తుతించుట ... | 47 |
| శ్రీమన్నారాయణుఁడు ప్రసన్నుఁడై రావణుఁ ద్రుంతు ననుట ... | 49 |
| దశరథునకు దివ్యపురుషుఁడు పాయసపాత్ర మిచ్చుట ... | ,, |
| దశరథుఁడు పత్నులకుఁ బాయసమొసంగుట ... | 50 |
| కౌసల్యాదులు గర్భిణు లగుట ... | ,, |
| శ్రీరామావతారము ... | 52 |
| భరతలక్ష్మణశత్రుఘ్నావతారము | ,, |
| దశరథుఁడు రామాదులకు జాతకర్మాది సంస్కారము లొనర్చుట ... | 53 |
| రామాదులు శాస్త్రాభ్యాసముసేయుట | 55 |
| **చతుర్థాశ్వాసము.** | |
| దశరథునికడకు విశ్వామిత్రుఁడేతెంచుట | 57 |
| శ్రీరామలక్ష్మణులు విశ్వామిత్రులవెంట నేగుట ... | 58 |
| తాటకాసంహారము ... | 59 |
| సుబాహుమారీచనిరాసము ... | 61 |
| అహల్యాశాపవిమోచనము ... | ,, |
| మిథిలాప్రవేశము ... | 62 |
| జనకాతిథ్యము ... | 63 |
| హరధనుర్భంగము ... | 64 |
| యువతులు శ్రీరాముఁ బెండ్లికొడుకుం జేయుట ... | 66 |
| వధూవరులకల్యాణమంటపప్రవేశము | 68 |
| సీతాకల్యాణము ... | ,, |
| భరతలక్ష్మణశత్రుఘ్నకల్యాణము | 69 |
| పరశురామవిజయము ... | ,, |
| **పంచమాశ్వాసము.** | |
| శ్రీసీతారామలక్ష్మణుల యరణ్యగమనము | 74 |
| దశరథవిలాపము ... | 75 |
| శ్రీరాముఁడు పౌరుల నుపేక్షించి గంగాతీరము చేరుట ... | ;, |

| విషయము. | పుట. |
|---|---|
| శ్రీరాముఁడు గుహాశ్రమమున వల్కలాదులఁ దాల్చుట ... | 76 |
| రాములు వనవాసకష్టములఁజెప్పి వందురుట | 77 |
| భరద్వాజాశ్రమ ప్రవేశము ... | 78 |
| రామాదులు చిత్రకూటమును జేరుట | 79 |
| పర్ణశాలానిర్మాణము ... | 80 |
| కాకాసురరక్షణము ... | ,, |
| సుమంతుఁ డయోధ్యఁ జేరుట ... | ,, |
| దశరథ మరణము ... | 81 |
| భరతుఁడు గిరివ్రజమునుండి యయోధ్యకేతెంచుట ... | ,, |
| భరతుడు దశరథునకగ్నికార్యములదీర్చుట | 82 |
| చిత్రకూటప్రయాణము ... | 83 |
| రామాదులు దశరథుమృతివిని శోకించుట | ,, |
| పాదుకాపట్టాభిషేకము ... | ,, |
| రామాదుల దండకారణ్యప్రవేశము | ,, |
| విరాధవధ ... | 85 |
| శరభంగదర్శనము ... | ,, |
| అగస్త్యదర్శనము ... | ,, |
| పంచవటీప్రవేశము ... | 87 |
| హేమంతర్తువర్ణనము ... | ,, |
| శూర్పణఖాకర్ణనాసచ్ఛేదనము ... | ,, |
| ఖరాసురాదివధ ... | 88 |
| మారీచుఁడు రావణప్రేరితుఁడై బంగారులేడి యగుట ... | 89 |
| శ్రీరాముఁడు సీతపనుపున మాయలేడిం దేఁబోవుట ... | 90 |
| సీత రాముకడకు లక్ష్మణుం బంపుట | 91 |
| రావణుఁడు సన్యాసియై సీతకడకేగుట | ,, |
| సీత రావణుం దూఱుట ... | 92 |
| రావణుండు సీత నెత్తుకొని పోవుట | 93 |
| రావణజటాయువుల ద్వంద్వయుద్ధము | ,, |
| రావణుఁడులంక జేరి సీతనశోకవనినుంచుట | 95 |
| రామలక్ష్మణులు సీతఁగానక పలవించుట | ,, |
| జటాయువు సీతావృత్తాంతముఁ జెప్పుట | 99 |
| రామాదులు పంపాసరోవరముజూచుట | ,, |
| రామలక్ష్మణులఁజూచి సుగ్రీవుడు భీతిల్లుట | 100 |
| హనుమంతుఁడు రామలక్ష్మణులఁజూచి మాటలాడుట ... | 10 |
| రామసుగ్రీవసల్లాపము ... | ,, |
| రామసుగ్రీవసఖ్యము ... | 10 |
| రాముఁడు సుగ్రీవునితో వాలినిజంపెదనని ప్రతిజ్ఞ సేయుట ... | 10 |
| సుగ్రీవుఁడు రామునితో వాలిపరాక్రమ మెఱింగించుట ... | ,, |
| రాముఁడుదుందుభిశరీరము నెత్తివేయుట | ,, |
| సుగ్రీవాదులు కిష్కింధను జేరుట | 10 |
| వాలి సుగ్రీవ యుద్ధము ... | ,, |
| వాలివధము ... | 10 |
| సుగ్రీవపట్టాభిషేకము ... | 10 |


## షష్ఠాశ్వాసము.


| విషయము. | పుట. |
|---|---|
| వర్షర్తువర్ణనము ... | 10 |
| రాముఁడు సీతావిరహార్తుఁడగుట | 11 |
| చంద్రాద్యుపాలంభము ... | ,, |
| శరదృతువర్ణనము ... | 11 |
| సుగ్రీవుడుసీతనువెదకసేనలకానతిచ్చుట | ,, |
| రాముఁడు సుగ్రీవుప్రమత్తతకుఁ గోపించి లక్ష్మణుఁ గిష్కింధకంపుట | 11 |
| తార లక్ష్మణు ననునయించుట ... | ,, |
| సుగ్రీవహనుమదాదులు శ్రీరాముపాలికేతెంచుట ... | 113 |
| సుగ్రీవుడునలుదెసలకుగపివీరులనంపుట | 114 |
| రామసుగ్రీవులు దక్షిణదిక్కునకు హనుమదాదులం బంపుట ... | ,, |
| వానరవీరు లెల్లెడల సీతను వెదకుట | 115 |
| హనుమదాదు లుదధితీరముం జేరుట | 116 |
| జాంబవంతుడుహనుమంతు నుగ్గడించుట | 117 |
| హనుమంతుఁడు సముద్రము దాఁట మహేంద్రగిరి నెక్కుట ... | 117 |
| సముద్రలంఘనము ... | ,, |
| హనుమంతుఁడు త్రికూటశిఖరంబుఁ జేరి లంకం జూచుట ... | 119 |

విషయము. పుట.
హనుమంతుఁడు చంద్రోదయవేళ లంకఁ జొచ్చుట ... 119
రావణాంతఃపుర ప్రవేశము ... 120
హనుమంతుఁడు సీతం గానక చింతిల్లుట ,,
అశోకవనీ ప్రవేశము ... 121
హనుమంతు డశోకవనిలో సీతను వెదకుట 122
రాక్షస స్త్రీలు సీతతో దుర్వాక్యములాడుట ,,
హనుమంతుఁడు సీతం గాంచుట 123
రావణుఁడు సీతకడ కేతెంచి దురుక్తులాడుట ,,
సీతాదేవి రావణునకు నీతి బోధించుట 124
రావణుఁడు సీతం జంప నుంకించుట 125
త్రిజట సీతను బెదరించు రాక్షస స్త్రీల వారించుట ... ,,
సీత చింతించుట ... ,,
సీత హనుమంతుఁ గని సంశయించి ప్రశ్నించుట ... 128
అశోకవనికాభంజనము ... ,,
హనుమంతుఁ డనేక రాక్షసులఁ జంపుట 129
అక్షకుమారవధ ... ,,
ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్ర బద్ధుఁ జేయుట ... 130
హనుమద్రావణసంవాదము ... 131
రాక్షసు లాంజనేయునితోఁకఁ గాల్చి యూరేగించుట ... 132
లంకాదహనము ... ,,

సప్తమాశ్వాసము.

హనుమంతుఁడు సీతయనుజ్ఞఁగొని వార్ధిఁ దాఁటి కపులంగలయుట ... 135
జాంబవదాదులు హనుమంతుం గొనియాడుట ... 136
హనుమదాదులు శ్రీరాముసన్నిధిం జేరుట ,,
హనుమంతుఁడు సీతావృత్తాంతముఁ జెప్పి శిరోమణి నిచ్చుట ... ,,
రాముఁడు సీతాశిరోమణిం జూచి దుఃఖించుట ... 137
సుగ్రీవుఁడు రామునకు వానరులంజూపి వారి పరాక్రమము దెల్పుట ,,
శ్రీరాముఁడు సుగ్రీవాదులతో యుద్ధమునకు వెడలుట ... 138
రామాదులు మహేంద్రపర్వతముచేరుట ,,
సముద్రతీర ప్రవేశము ... ,,
శ్రీరామునిసీతావియోగదుఃఖము 139
రావణుఁడు కపిసేనలఁజూచి మంత్రులతో నాలోచించుట ... 140
కుంభకర్ణునివీరాలాపములు ... 141
విభీషణుఁడు నీతి నెఱిఁగించుట ,,
ఇంద్రజిదాదులు విభీషణుం దూఱుట 142
విభీషణుడు రావణునకుఁగర్తవ్యము దెల్పుట ,,
రావణుఁడువిభీషణుందన్ని వెడలఁగొట్టుట ,,
విభీషణశరణాగతి ... 143
శ్రీరాముఁడు హనుమత్ప్రముఖ కపిసం బున విభీషణు రక్షించుట ... ,,
విభీషణుఁడు రామునకు రావణుపరాక్రమముఁ దెల్పుట ... 144
విభీషణునిలంకాపట్టాభిషేకము ,,
శ్రీరాముఁడుదర్భశయనుఁడై సముద్రుఁ బ్రార్థించుట ... ,,
రాముఁడు సముద్రుపైఁ గోపించి బ్రహ్మాస్త్ర మేయుట ... 145
సముద్రుడు శ్రీరామునిశరణంబువేడుట 146
నలుఁడు సముద్రముపై సేతువుఁగట్టుట 147
శ్రీరామాదులు లంకకుఁ బయన మగుట 148
హనుమంతుఁడు రామునకు రావణు విహారస్థలంబులఁ దెల్పుట ... 151
శ్రీరాముఁడు వ్యూహముల బన్నుట ,,
శుకుఁడు రావణునకు రామవృత్తాంతము నెఱిఁగించుట ... 152
రాముఁడు సువేల మెక్కి లంకంజూచుట 153
రావణుఁడు వానరసైన్యముకడకు శుక సారణుల నంపుట ... 154
శుకసారణులు రామసేనావిశేషము దెల్పుట ,,
శుకసారణులు వానరవీరుల నేర్పఱిచి తెల్పుట ... 155

| విషయము. | పుట. |
|---|---|
| రావణునానతి విద్యుజ్జిహ్వుఁడు రామశిరము సీతకుఁ జూపుట ... | 156 |
| సీత రామశిరముఁ జూచి దుఃఖించుట | ,, |
| సరమ రాక్షసమాయఁ దెలిపి సీతాదుఃఖముఁ దీర్చుట ... | 157 |
| మాల్యవంతుఁడు రావణునకునీతిచెప్పుట | 158 |
| రావణుఁడు మాల్యవంతుఁ గోపించి వీడ్కొల్పుట ... | 159 |
| రావణుఁడు సౌధాగ్రమునఁ గొలువుదీరుట | ,, |
| సుగ్రీవుఁ డెగసి రావణుకిరీటంబులు నేలఁ బడఁ దన్నుట ... | 160 |
| సుగ్రీవరావణ మల్లయుద్ధము ... | ,, |
| కపులు లంకను ముట్టడించుట ... | 161 |
| అంగదురాయబారము ... | ,, |
| అంగదుఁడు రాక్షసుల నురు మాడుట | ,, |
| రావణుఁడు సకలసేనల నాయత్తపటిచి రణభేరి వేయించుట ... | 162 |
| రామరావణసేనలు యుద్ధసన్నద్ధములగుట | ,, |

## అష్టమాశ్వాసము.

| విషయము. | పుట. |
|---|---|
| వానరరాక్షసుల ద్వంద్వయుద్ధము | 165 |
| ఇంద్రజిత్తు రామలక్ష్మణుల నాగపాశబద్ధులఁ జేయుట ... | 166 |
| రాక్షసస్త్రీలు సీతకు దాశరథులఁ జూపుట | 167 |
| నాగపాశబద్ధులగు దాశరథులం జూచి సీత శోకించుట ... | 168 |
| హనుమంతుఁడు విజృంభించుట | ,, |
| గరుడి వచ్చి నాగపాశముల వదల్చుట | 169 |
| దాశరథులు మూర్ఛఁ దేరుట ... | ,, |
| ధూమ్రాక్షుఁ డంగదునిచే నీల్గుట | ,, |
| అకంపనుఁ డాంజనేయునిచేఁ జచ్చుట | 170 |
| ప్రహస్తాదులు వానరవీరులతో ఘోరముగఁ బోరి దోరుట ... | ,, |
| రావణుఁడు యుద్ధమునకు వెడలుట | 171 |
| రాముఁడు రావణుసైన్యముఁ గని యచ్చెరువడి విభీషణు నడుగుట | 172 |
| విభీషణుఁడు రామునకు రావణు సామర్థ్యం బెఱింగించుట ... | 173 |
| సుగ్రీవుఁడు రావణు నెదిర్చి మూర్ఛిల్లుట | 174 |
| రావణుఁడు గజాదివానరవీరులను మూర్ఛ నొందించుట ... | 175 |
| హనుమంతునిచే రావణుఁడు మూర్ఛిల్లుట | ,, |
| నీలుఁడు రావణుతోఁ బోరుట ... | 176 |
| రావణుశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట | 177 |
| రామరావణయుద్ధము ... | ,, |
| రాముఁడు యుద్ధశ్రాంతుఁడగు రావణునిలంకకు బుచ్చుట ... | 178 |
| లక్ష్మణుఁడు మూర్ఛదేరుట ... | ,, |
| రాక్షసులు కుంభకర్ణుని నిద్రలేపుట | 179 |
| కుంభకర్ణుఁడు రావణానుజ్ఞాతుఁడై యుద్ధమునకు వెడలుట ... | ,, |
| కుంభకర్ణయుద్ధము ... | 180 |
| రాముఁడు కుంభకర్ణుఁ జంపుట ... | 181 |
| రావణుఁడు కుంభకర్ణమరణమునకు శోకించుట ... | 182 |
| మహోదరాదులు హనుమదాదులచే జచ్చుట ... | 183 |
| లక్ష్మణుఁ డతికాయుం జంపుట ... | ,, |
| ఇంద్రజిత్తుమాయాయుద్ధమున వానరవీరులు మూర్ఛిల్లుట ... | 184 |
| హనుమంతుడు సంజీవకరణిచే బ్రతికించుట | ,, |
| సుగ్రీవహనుమంతులచేఁ గుంభనికుంభులు చచ్చుట ... | 185 |
| ఇంద్రజిత్తునికుంభిలాహోమము సేయుట | ,, |
| లక్ష్మణుఁ డింద్రజిత్తు వధించుట ... | 186 |
| రావణుఁడు మరల యుద్ధమునకేతెంచుట | ,, |
| రామరావణయుద్ధము ... | 188 |
| శ్రీరాముఁడు రావణుం ద్రుంచుట | 190 |
| మందోదరీవిలాపము ... | 191 |
| విభీషణులంకాపట్టాభిషేకము ... | ,, |
| సీతారాములు పుష్పకారూఢులై యం[illegible]తో నయోధ్య కేతెంచుట | ,, |
| శ్రీరామపట్టాభిషేకము ... | 192 |

శ్రీ ర స్తు.

# రా మా భ్యు ద య ము.

## పీ ఠి క.

శ్రీరామాకుచహారనాయకమణిశ్రీఁ జేయుసాకారశృం
గారం బై తగుమచ్చ వక్షమున భూకాంతాస్థితిన్ దెల్ప సౌ
భాగ్యాంభోధి న్వెలసిల్లువేంకటనగాధ్యక్షుండు రక్షించు గొ
బ్బూరితిమ్మనృపాలసింహునరసింహోర్వీశచూడామణిన్. 1

చ. పలుకువెలంది యే యువిదపజ్జలఁ గోడలికంబు సేయు నే
కలికి కనుంగుటూడిగపుఁగత్తియపిండు శచీముఖామరీ
కుల మగజాత యే చెలువకుం జెలి యయ్యలమేలుమంగ భా
సిలుసిరు లుంచు గొబ్బురినృసింహనృపాలునిమందిరంబునన్. 2

ఉ. ఆయతధర్మబోధము నిరంతరశాస్త్రవివేకమున్ జగ
ద్గేయపటుప్రతాపమునుఁ గీర్తియు నూర్జితబాహుశక్తియున్
బాయక యుండఁ జేసి నిరపాయముగాఁ గరుణించి విష్ణుపం
చాయుధి యేలుఁ గావుత మహామహు గొబ్బురినారసింహునిన్. 3

చ. అలరులపాన్పు పచ్చడము నైనవరత్నమయాతపత్రమై
కొలువు హజారమై యలఘుకుందునియిచ్చకు వచ్చినట్లనే
యలరు ననంతకుండలి సహస్రముఖంబుల నాకు మూర్తిమం
డలి కృప చేసి ప్రోచుఁ గృతినాయకుఁ గొబ్బురినారసింహునిన్. 4

చ. పసిఁడిమెఱుంగుటెక్కెలిరుఁబక్కియలన్ సురటుల్ వలె న్సము
ల్లసదసమానిలాంకురములం బొరియించుచు సేద దేర్ప రా
క్షసుల జయింప నేగునెడ శార్ఙ్గికి వారువమై భజించి సొం
పెసఁగెడుపుల్గురాయఁడు జయోన్నతు లిచ్చు నృసింహశౌరికిన్. 5

దరు దొసరించునీలలలితాంగదశోభితబాహువిక్రమ
స్ఫురణను మిత్రవంశపరిపోషణశక్తిని సామ్య మొందుటన్. 101
ఉ. కోపము చూపినం బగఱకుం దల చూపఁగ రాదు సుప్రసా
దోపగతిం గనుంగొనిన నొందు సిరుల్ శరణార్థికోటికిన్
గోపమునుం బ్రసాదము నకుంఠితముల్ నృపు లీడు వత్తురే
పాపనృపాలచంద్రునకుఁ బాపవిమూరునికిం గళాధృతిన్. 102
క. ఆపన్నగనాథుఁడు మతి, నాపన్నగణాదరమున హరికిం బ్రతియై
పాప న్నగపతిధృతి యా, పాపన్నగరప్పకీర్తిఁ బ్రబలున్ జగతిన్. 103
ఉ. రం గననన్య మై సుధ తెలుం గన శోభిలి విన్గొలంకుచే
రం గసదిందుదీప్తి నెదురం గనకోదరుకంబుకంఠిదూ
ఱంగ ననంగుజాతిపగఱం గనలం గమికించి శివి మీ
ఱంగ నటించుగొబ్బురిపురప్రభురంగనకీర్తి రంజిలున్. 104
క. ఇట్టికుమారులఁ గని చేపట్టె జయేందిర నృసింహపార్థివుఁ డాజి
న్మట్టించె వైరిశిరములు, ఘోట్టాణకఠోరఘోరఖురపుటపటలిన్. 105
మ. తనచేయించుననంతయాగములచేతం దేవతల్ దృప్తులై
వనజాతాహితుత్రోవఁ బోవమిఁ గృశత్వం బేది యారాజు వ
ర్ధన మొందం గని దానవార్థి యభివృద్ధం బై నిజాతీణదా
సనిధానాంబు నగున్ వితీర్ణిఁ దగు నెన్న న్నారసింహాధిపున్. 106
సీ. ఉప్పుతోఁ దొమ్మిదియును బెట్టి కృపణర,క్షణము గావించు నేగుణసముద్రుఁ
డడుగుమాత్రనె పెక్కు నడుగుల కిచ్చికీ, ర్తనఁ బొందు నేపుణ్యజనవిభుండు
నెలకట్టడలు చేసి నిఖిలబుధత్రాణ, మొనరించు నేపురుషోత్తముండు
వర్షాశనంబు లవ్వారిగా నొసఁగు యో,గ్యద్విజశ్రేణి కేఘనుఁడు కరుణ
గీ. నరుణకిరణప్రతాపుఁ డేధరణివిభుఁడు, సనయవినయప్రభావుఁ డేయనఘమూర్తి
యతఁడు గొబ్బూరితిమ్మరాజాగ్రసుతుఁడు, సరసగుణహారి గొబ్బూరినరసశౌరి. 107
సీ. మరలఁ దేనీ వజ్రమాతంగహయములఁ, గలయనీ పదియాఱుకళలకొడుకు
నూర్మికా చకచకద్యుతుల మిన్నందనీ, చెలఁగనీ గంగతో గలసి మెలసి
సప ధరింపంగనీ శంఖసంఘంబుల, మురియనీ మౌక్తికంబులు ధరించి
మగుడంగ నీననీ తెగుదారి మ్రాఁకుల, బ్రబలనీ వెన్నునిపాన్పుచెలిమిఁ
గీ. బ్రతిఘటింపంగఁజాలునే పాలకడలి, శూరమణి యైనగొబ్బూరినారసింహ
రాజసింహభుజాబలప్రభవ మైన, కీర్తిరోచిఃప్రవాహవిస్ఫూర్తితోడ. 108
ఉ. సంగరభూమి శత్రునృపసంఘము గెల్చి ధృతిం దదీయస

భువనవిదితఘనాస్త్రములఁ దనర్చి, సైంధవాకృతిఁ దెల్పు నా సైంధవములు. 145

క. ఆకర్షింతురు నారుల, నాకుంచితధర్మ లనుచు నసమశరశ్రీ
డాకాళలం బెలర్పఁగ●, బ్రాకటముగ వీటిమేటిభటులుఁ విటులున్. 146

## పుష్పలావికాదివర్ణనము.

సీ. బాల! నీమోమున వ్రేలక యున్నె యీ, పద్మముల్ దునిమినపాతకంబు ?
కలకంఠి! నీకన్నుఁగవఁ గప్ప కున్నె యీ, కువలయసంతతి కోయునఘము ?
కొమ్మ! నీమెడఁ జుట్టుకొన కున్నె యీపోక, పూఁబొత్తి చిదిమిన భూరికలుష
మెలనాగ నిపదంబులఁ బెన్గ కున్నె యీ, పల్లవంబులు గిల్లుపాప మొకట
గీ. నని విటాలి నిజాంగమోహనత లెంచి, మరులుకొని త్రస్తరులు వల్కి విరులుకొనఁగ
మొలకనవ్వులతెలుకులు వొలఁకఁ గలిగి, పుష్పలావిక లప్పురిఁ బొల్తు రెపుడు. 147

సీ. గోప్యంబుగా నేను గోరంట వలె నన్ను, జాతులే పచరింపఁ జను నెనాతి ?
మరువమ్ము నొందించుమా నన్నుఁ జేపట్టి, వట్టివే రేటికి వనరుహాక్షి ?
పొగడ వలతు నన్నుఁ బోరచి సేయకే, కుముదంబు చూపి యోకోమలాంగి !
దండఁ గోరితి నింతె దయసేయు మిప్పు డీ, నన వద్దు నాకుఁ గన్యాలలామ !
గీ. యనుచు నీగతి నర్మోక్తు లాడ వినుచు, హావభావవిలాసంబు లలరఁ గనుచు
నాత్మ విటకోటిఁ దేలింప నగుచు నగుచు, నలరు లమ్ముదు రవ్వీట నలరుఁబోండ్లు. 148

ఉ. ఈయెలదోఁటకెంజిగురు లీయెలయుంపులచిల్కబోద లీ
కోయిలపిండు లీతలుకుఁ గ్రొవ్విరు లీయెలదేఁటిమూఁక ము
న్నాయుగురుంగటారిదొర కబ్బినఁ దాఁ గను విచ్చి చూడఁగా
నాయళికొత్తుఁ డోపఁ గలఁడా ? యనఁగాఁ దగి యొప్పు నప్పురిన్. 149

సీ. సరసులా యివి కవి జాలంబుఁ బోషించు, సరసులు గాక యో సరసిజాక్షి?
మల్లులా యివి చైత్ర మహీభర్త యేలిన, మల్లులు గాక యో మందగమన?
చిగురులా యివి వనశ్రీహస్తమణిమరీ, చిగురులు గాక యో యిగురుఁబోఁడి !
మంజరులా యివి మధుపగీతము లైన, మంజరుల్ గాక యో మంజులాంగి ?
గీ. యనుచుఁ గుచములు లికుచములను జయింపఁ
గచము లోడింప నళిశాబక చయములను
లతలఁ దనుకోమలతలు గెల్వఁగ వినోద
వనుల మింతురు వీటిజవ్వనులు మెఱసి. 150

చ. వలపులవింటివానిదళవాయి వసంతునిజోడుకోడె పా
టులఁ బడ కుండఁ గుండలికుటుంబము నాఁకలిఁ దీర్చుచందనా
చలగృహమేధి యొప్డు వడ చల్లనిచల్లనిగాడ్పు వీటఁ జె

క. అవసర మక్కఱలం గై,దువుకర్జములందు వేఁటతోఁటలయందున్
దవు లైనపాతలెంకల,నువుటకు మముఁజూఁడు మాపినపు డేపు డైనన్. 9

తే. కాన వేడుక మాతువు గాని దేవ!, వేఁట వెడలంగరాదె మామాటమీఁదఁ?
జెలఁగి మావింటి నేర్పును జేతిసూటి, నీవు చూచినఁ జాలు నన్నింటిఫలము. 10

క. అదిగాక దేవ! వేఁటకు, నదనుం బద నైన దిప్ప డడవులఁ బందుల్
కదుపులుకదుపులు గొని చనుఁ, బొద లీఁగుచుఁ జొప్పుఁ దెలిసి పొరిఁగొనవచ్చున్. 11

క. దేవర! దయ్యాలకు నై, కావించినతోఁటదొడ్లు కలఁచుంబందుల్
రేవగలుచేలచెట్లన్, గావలిపజఁ దోడరి పులులు కసివెస మెసవున్. 12

తే. పసిగొనుచు మేయవచ్చిన, పసిఁ గొనుచుం గోలుపులులు బలిసెన్ నృప! నీ
యసి యాడునేని యచ్చట, నసియాడం దఱచు వెఱచు నఱచుం బఱచున్. 13

వ. మఱియును. 14

చ. కల దొకకాన దేవ! సరి గానఁ దదుగ్రమహావరాహకో
టులకును దల్లతాగ్రహకుడుంగములన్ దళుకొత్తుతేటిడాఁ
టులకుఁ దదీయచందనపటోలతమాలరసాలవృక్షవా
టులకుఁ దదంతరస్థసకుటుంబవనాటుల కెల్లచోటులన్. 15

క. ఓడక చిఱుపులిమొత్తము, నేడికపొట్లెళ్లరీతి నెదిరినిరూఢిన్
గ్రీడింతు రక్కి యాడుచుఁ, జూడం గలయచటిచెంచుచుంచుంగొమరుల్. 16

ఉ. హాళిఁ గురంగపాళి శరభాళి నడల్చి కదల్చి కేసరి
శ్రీలఁ దృణీకరించి చమరిం బులి నమ్ముల నొత్తి మత్తశుం
డాల ఘటోపకారకలనం దగి యందుఁ జరింతు రెంతయుం
జాలరు వీరవిభ్రమరసంబు లెసంగు మిటారిబోయతల్. 17

ఉ. నావుడు వానివాక్యరచనల్ విని ధర్మ మయుగ్రజంతుశి
క్షావిధి యంచు వేఁటఁ జన గాంక్ష మెయిన్ ధనురస్త్రశస్త్రలీ
లావిధివేత్తలన్ మృగయులన్ జనుదేరఁగఁ జాటఁ బంచి ధా
త్రీవిభుఁ డానిశీథి నిదురించి నిశాంతమునందు వెల్వడన్. 18

## దశరథుని మృగయావిహారము.

చ. సమధికహర్ష మెచ్చ నొకసాహిణి దెచ్చె జయానహప్రశ
స్తిమదనిలత్వరాతిశయజిత్వరగత్వరతాలఘుత్వరాం
గము సముదీర్ణసన్నహనకమ్రతరాంగము చిత్రచారుచం
క్రమణవిధావధీరితకురంగము నొక్కతురంగమున్ వెసన్. 19

క్షణి ! భూరక్షణదక్షిణస్ఫుటకటాక్షా ! నిత్యసత్యక్షమా
గుణ ! హార్యక్షసదృక్షశౌర్యసురక్షోదక్షను ప్రాభవా !. 139

క. పూర్వాదిపుణ్యరాజా, ఖర్వకథాగతివిబోధకవిహారసగ
ర్వార్వఖురటంకచూర్ణిత, సర్వాహితవీరముకుటచయఘటితమణీ !. 140

మాలిని. తరణిసదృశతేజా! దాతృతారాజరాజా, గురుబుధసురభూజా! కుంభినీరాజరాజా!
సరసగుణసమాజా! శాత్రవాంభోజరాజా!, నరవరవినుతౌజా! నైపుణీభోజరాజా!.

గద్యము. ఇది శ్రీమదొంటిమెట్టరఘువీరశతకనిర్మాణకర్తృజగదేకఖ్యాతిధుర్యాయ్యలరాజు తిప్పయమనీషిపర్వతాభిధానపౌత్త్రాక్కయార్యపుత్త్ర పరిశీలితసమిద్ధరామానుజమతసిద్ధాంతమర్మముమ్మిడివరదాచార్యకటాక్షవీక్షాపాత్త్ర హృదయపద్మాధిష్ఠిత శ్రీరామభద్ర రామభద్రకవిప్రణీతంబైన రామాభ్యుదయమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

# రామాభ్యుదయము

## తృతీయాశ్వాసము.

క. రఘునాయకచరణాం
భోరుహరసపరవశైకపుష్పంధయ! గం
భీరగుణోదధి! విజయ
శ్రీరత! గొబ్బూరి నారసింహనృపాలా!. 1

వ. అవధరింపుము తదనంతరకథావిధం బెట్టి దనిన. 2

### వేశ్యలు ఋష్యశృంగు నయోధ్యకుఁ దోడ్తెచ్చుట.

మ. రమణుల్ సంభ్రమ మూని మౌనిఁ గొని తేరం గాంచి రేతెంచి చూ
పుమెఱుంగుల్ కచమేఘముల్ దడబడం భ్రూమండలీశక్రచా
పము లేకాకృతి మీఱ హారకరకాపాతం బురోజాద్రిపా
ర్శ్వములన్ సామ్యము నొంద నప్పటికి వర్షాలక్ష్మితోఁ బుట్టువై. 3

చ. ఇతఁడు తపస్వివేషదివిజేంద్రుఁడ తప్పదు గాక యున్న నాఁ
డితఁ డరుదేరఁ దోరణము లెల్లెడలందు నమర్చి పేర్చిన
ట్లతులసుపర్వకార్ముకచయప్రభ నింగి నలంకరించునో?
యితనిప్రయాణభేరులయి యెంతయు మ్రోయునొ మేఘమాలికల్? 4

మ. అని పైపైఁ బ్రమదంబునన్ బురము వా రాబాలగోపాలమున్
గనుఁగో నమ్మునిలోకచంద్రముని దృక్పర్వంబు సంధిల్లఁ జే
యు నజేయున్ నిఖిలాఘమోఘకరణోద్యుక్తప్రభావాధికం
జనపాలాగ్రణి తెచ్చె నచ్చెరువుగా శాంతాసమేతంబుగన్. 5

ఉ. జలబిందుచ్యుతికల్మి జల్లెడలయోజన్ బొల్చెక్రొక్కాఱుమ్రోఁగుల్
బలుగమ్మచ్చుల సాఁగఁగాఁ దిగిచి శాలస్వర్ణకారుండు వె
గ్గలమై యంబరలక్ష్మి కాభరణము ల్గావించెనో! నా నిర
ర్గళదీప్తిన్ గనుపట్టె నమ్మెఱుఁగుఁదీఁగెల్ కంకణవ్రాతముల్. 6

క. ఈపగిది౯ భీకరకర, కాపాదస్తనితవిద్యుదాటోపమరు
చ్చాపలతాశ్రీకరమై, యాపుణ్యఘనాగమము ఘనాగమ మయ్యెన్. 7

### దశరథుఁడు శాంతాయుతుఁ డగు ఋశ్యశృంగుఁ బూజించుట.

క. ఆదంపతులం గొనిచని, పూజించె౯ వినయపూర్వముగ మగువలతో
రా జెల్లఁ జేర్చె దీప్తి౯, రాజిల్లుమణీమయాసనం బిడి కూర్మిన్. 8

క. సుతజనికారణ మగున, య్యతి యతిభవ్యాగతిం బ్రహర్షోత్కర్షా
న్వితు లైరి దశరథక్షితి, పతికులశేఖరుని ధర్మపత్నులు కోర్కిన్. 9

గీ. మునిచంద్రుని యకలంకా, భినవద్యుతి మీఁద మీఁదఁ బ్రేమం గ్రోలె౯
దనివి సన కపుడు నృపము, ఖ్యనికులపాలికల దృక్చకోరశ్రేణుల్. 10

క. పరమతపోనిధి సమ్ముని, నరపతి యీగతి పునఃపునఃపూజాసం
స్కారణంబుల నతిసంతో,షరసాంబుధిఁ దేల్చి సూక్తిచాతురిఁ బలికె౯. 11

క. ఈశుద్ధసత్త్వరీతి మ,హాశార్ఙ్గశ్రీవిభూతి నాశౌరివి గా
కోశాంతాధిప! పరమద,యాశాలీ! ఋశ్యశృంగ! యతిమాత్రుఁడవే? 12

### పుత్త్రికామేష్టి.

చ. అని కొనియాడి యాత్మనిలయంబున నొక్కెడ మాని నుంచి మం
తనమునఁ బుత్త్రికామసవనక్రియకు౯ దగుయత్నము ల్విధా
నున కటఁ దెల్పి యమ్మునియనుజ్ఞ నయజ్ఞుఁడు యజ్ఞకర్మక
ల్పనమతి నమ్మహీపతిలలాముఁడు పొల్చె మహోత్సవంబున౯. 13

క. ముష్టింపచచరితామృత, వృష్టి౯ నిజదారసస్యవిసరంబునకు౯
బుష్టి ఘటియించె నతిసం,తుష్టమనోరథుఁడు దశరథుఁడు భూవిభుఁ డై. 14

మ. అలఘుశ్రీనిధి విశ్వభూతలవరుం డాఋశ్యశృంగర్షి ము
ఖ్యుల ఋత్విక్కుల నప్పు డేర్పఱిచి యాగోద్యోగరాగాంకురం
బులు సందీక మది౯ బెనంగ సుచితంబుల్ ద్రవ్యముల్ తోరహ
త్తులుగాఁ గూర్చి నిజాంగనాజనసమేతుం డై ప్రమోదంబున౯. 15

క. హారిసరయూసరిజ్జల, పూరంబులఁ గ్రుంకి యాగభూస్థలి చేరె౯
బ్రారంభించిరి నిగమా, కారులు యాజకులు పుత్త్రికామాధ్వరము౯. 16

చ. అలనృపయాగభాగఫల మాన దివి౯ బలభేదియాదిగాఁ
గలసుర లేగుదెంచి కుతుకంబున నుండఁగ హారి వారిజా
క్షులతుదవాఁడికో డెవలిగుబ్బల జొబ్బిలునమ్మ్రగీమదో
జ్జ్వలతరగంధసారము లసారము లయ్యె నిరర్థకస్థితి౯. 17

క. ఆవర్తధూమచికురధు, రానవహోమము౯ శ్రుతిమనోహరస్వరము శుభాం
గావిష్కృతంబు నై భా, మావేషము దాల్చె నపుడు మఖవాటి తగ౯. 18

క. నెలమసల మెఱసె నానృప, కులసతి లేఁగౌను మిన్న కుచకోకముఖం
బులు నల్లనయ్యెఁ గ్రమ్మఱ, నలఁతం బడె మందగతుల నడుగుందమ్ముల్. 89

తే. ఉదరగతపద్మనాభతల్పోరగేంద్ర, జనితఫూత్క్రియలో నాఁగ నినుమడించె
నొడలియలసత నకనక లాదవఁ బొదలు, బెట్టునిట్టూర్పు లాచంద్రబింబముఖికి. 90

తే. నిగిడి పొక్కిలివిరినుండి నిగ్గమించు, నట్టిపట్టుపదరేఖ దా నగుటఁ జేసి
యారుపేరెన్నికకు నెక్కె నతిశయిల్లుఁ, గప్పునునుఁజాయజిగికల్మిఁ గంజముఖికి. 91

క. మన్నించునుడిగ మోపక, యున్నం బతి సతిని దౌహృదోదయశుభసం
పన్నత వర్తిల్లెడు నెడ, మన్నించుట సిద్ధ మెందు మానినులందున్. 92

మ. బలిసెం గౌను నడ ల్తడంబడియెఁ గన్పట్టెన్ దనుగ్లాని చె
క్కులఁ జన్మొక్కులఁ దెల్పు నల్పొదవెఁ గూర్కుల్ గూర్కొనెం గంట వె
ల్వెలఁ బాఱెన్ ముఖచంద్రమండలము పాల్చెన్ నోరు మృద్గంధగం
ధిలమై కోసలకన్యకున్ నృపపురంధ్రీమాన్యకున్ ధన్యకున్. 93

చ. కులమణి రైన యన్నెలఁతకున్ మసలె న్నెల చీరచిక్క మా
టలఁ దగె మ్రానుపా టెడ నెడన్ వెడగూర్కు జనించె మించె నూ
ర్పులు మనసయ్యె వెల్మిడికిఁ బుట్టెను జాల నరోచకంబు మై
నలఁతయుఁ దొట్టె నోరఁ దఱు చయ్యెను జిట్టుము లోకిరింతలున్. 94

క. సుదతి యతిబోధనిధియై, యుదరస్థితచిన్మయాంబుజోదరతేజో
భ్యుదితరఘువీరగుణసం, పదఁ దెల్పెడుకరణి నిట్లు భావించె మదిన్. 95

చ. అనుపమగర్భభారమున నంగన చంక్రమకేళికిన్ సహిం
పనియలమందగామిని యభంగపతంగమతంగజోగ్రకా
ననసరసీసముద్రభువనంబులు దాఁటి చనంగఁ గోరు నే
మని కొనియాడవచ్చు నుదరార్భకజన్మధురీణవాసనల్. 96

ఉ. కోమలి ప్రోది రాచిలుకకున్ ఫల మర్మిలి నందియియ్య మే
నోమనిదయ్య నయ్యెడఁ గృపోజ్జ్వలయై సకలాశ్రితార్థిగో
త్రావరుడీప్సితార్థఫలదానమె సేయఁదలంచుఁ గంటక
స్తోమజిగీషమై హరికిశోరము గర్భమునందుఁ బూనుటన్. 97

క. కేళీసరోజదళఘుట, నాలసమతి యయ్యు నప్పు డాత్మఁ దలంచున్
బాలిక పరదళముల నమ, కూలప్రతికూలలీలఁ గూర్పక విప్పన్. 98

ఈ. పూనిక నాటతోఁటవలపు ల్గలకప్రపుఁగమ్మదూళిపూఁ
దేనియ యేటికాలువలు దీర్పఁగ నోపిక లేనిదౌహృద
శ్రీనిధి యాధరాధిపతిచేడియ సింధునిబంధనక్రియా
మానఘనుతిక్రియల్ దలఁచు మల్లమునందు నహర్నిశంబులున్. 99

చగమి న్నెన్నడఁ గప్పుకొప్పుమెఱుఁగుంజాయన్ మయూరంబులన్
బాగిలించెన్ నాగిలించె నొంచె గెలిచెన్ బాఁబోఁడి కీయందముల్
బ నా ంపగ మా సుకార్యవిధిమత్ప్రాణేశ్వరిం జూపవే. 237

క. వనదేవత! కానవుగద, మనుపనుభూజాకృతిన్ లతాంగిని నీవై
నను రాజహంసగమనన్, గనవే కమలాభిరామ! కమలాకరమా!. 238

ఉత్సాహ. అంగనాలలామఁ గానవా లతాకురంగ! మా
తంగమా! భుజంగమా! పతంగమా! సురంగమా!
లుంగమా! లవంగ! మాతులుంగ! మాధవీపట
ద్భృంగమా! వనీరమా! కరీరమా! సమీరమా! 239

క. కుందమ్ములార! పలువగ, లం దన్వికి మీకునుం గలదు బాంధవ మా
యిందుముఖిఁ జూపుఁ డావల, నందెను నట్లయిన విరివి యగు మీసొబగుల్ 240

సీ. అదె లతాతన్వి యొప్పునకొప్పని, పటుకలాపికలాపభరముఁ జూచు
నవె తన్వితరళతరాపాంగరుచు లని, సారంగదృక్కకచ్చకలు చూచు
నవె జనరాలిమోహనపుఁ బాలిండ్లని, పరువడిఁ గుంభికుంభములు చూచు
నదె కోకిలాలాప యసి కూకునంను ను, యేగుంగుపుర లేఁగొనుఁ జూచుఁ

తే. జూచుచిగ్గఱుఁ గమ్మఁ జూచుచునుఁ బొరలుఁ గగలువిరహాగ్నిఁ బొగులుచునొగులు
నెచటి కేగితె ప్రాణేశ్వరి! యిటంచుఁ, జేరు వగఁదారు నా రఘువీరుఁ డిటులు. 241

తే. తనరు నినుఁ బాసి యొకముహూర్తంబు బ్రహ్మ, కల్పమై మించఁ గా రేవగళ్లు నేను
గడపుచున్నాఁడ నిందుఁ గర్ణనాక్షి. శకధరుండును నాకు లోసరసిజాక్షి!. 242

చ. అవిరళకంటకోపలకులాకుల మిట్టిమఖండదండకా
టవిఁ జనునప్పు డక్కటకటా! గమణీమణీయపాదప
ల్లవయుగ మెట్టు లోర్చనో యిలాధరఘోరదరీనిరీక్షణ
ప్రవణత నెట్లు చెందెనొకొ పాపనిధీ! సమిద్గిత్తగుత్తతిన్ 243

తే పుడమిపుట్టుం కనూ పుష్పఁబోఁడ స్న స్పైగొఁను మీకు భూజమ్ముంగాగ!
నోం నీడయు గుముఁ గాపాడుఁ డరసి, యభిగాత్రైఃఫలావాప్తి యగు నిజంబు.

తే అనుచు నస్త్రత్స్యత్రి నట్లవ్విభుండు, కలయఁ జూచుచు నాభిముఖ్యమునఁ జనుచు
విరహసంతాపవివశుఁ డైవిపినవీథి, వెలఁద క్రొవ్వేదరాలు క్రొవ్విరులు గనియె. 245

తే. జనకజాలకసహజవాసనలఁ దెలుపు, క్రొవ్విరులు గాంచి మతియును గొన్ని నెఱయు
విమలతరతారహారదామములు గాంచి, యందియును గాంచి మోదంబునందె విభుఁడు.

ఉ. క్రీడమెయిన్ వెడల్చి వెసఁ గ్రిందికి మీఁదికి వైచి కందుకం
బాడఁ దొడంగె సింధుశరణాగతశైలశతంబులం గర
శ్లాఘఁగనీక మంథనగమాడిననాఁటి పరిభ్రమక్రమా
మ్రేడితవేగవాసనలు మేకొలిపెన్ బళిరె! తదస్త్రముల్. 108

క. జలమాని యెగయుసచపల, జలదము లసులెత్తి దాఁటి జలధిభటు లనం
బొలిచి తెగె రాముశరముల, నిల జడసంగతి సమాప్తిహేతువు గాదే?. 109

ఆ. విషకృశాను లడర వీచికానిక్షిప్త, మగుచు సెగయుదెంచె నహికులంబు
వింటఁ గడలి యేయువిశిఖవ్రజముపోలె, నెదిరి తెగియె విభునిప్రదరములను. 110

వ. వెండియు రఘుపుంగవుండు కుండలితకోదండుం డై యేయుచుండం గొంపలుండు గొందులు వెదకి వెదకి వెంట వెంటం బడి వేఁటలాడు నైంద్రబాణమ్ములునుఁ దెరలెత్తి మొత్తంబులై హత్తునుత్తుంగతరంగపాథఃపూరంబు చమురుగాఁ గ్రోలి మండు నుద్దండసాహసస్వాహానాయకసాయకంబులును నారసాతలంబుగా జడధిపాయసాడ నడఁచి తిమితిమింగిలగ్రాహకాకోదరకమకరకర్కటకాదిజలగ్రహనివహంబుల విహాయసంబున కెత్తి త్రిప్పికొల్పుసురకరువలితూపులును మంథానమహీధరప్రవరప్రపితామహసహస్రంబు లనుబుద్ధి నుద్ధరించుధరణీధరపరంపరలం బుట్టించుచు బిట్టుగా నిరంతర గుభులుగుభులుధ్వానంబు లుప్పతిల్ల గుప్పిగుప్పి చుట్టుపడుగు గానంబడ నతిగంభీరారంభంబున నష్టదిక్కూలం జెదరి మూలజంబాలంబు లంబరంబున కెగయం జేయు నద్రిభేదనాకశరంబులును గ్రమ్ముకొని యింక నెక్కడికడలి భాగీరథి బట్టబయిటం బడియెఁగదా! గౌతమికి గతి యెయ్యది? కాళింది యెందుఁ జేరుఁ? దక్కు పెక్కునదులకు దిక్కెక్కడనో? యనిపించె నయ్యవసరంబున. 111

క. వే తనివిసనక చేతని, శాతబ్రహ్మాస్త్ర మంది సంధించుతఱిన్
సీతాపతిఁ జేరి సుమిత్రాతనయుఁ డహో! మహాత్మ! తాళంగదవే. 112

ఉ. నీకడకంటిసత్కరుణ నేఁ డటు జానకిఁ జూడఁబోయెనో
కాక శమింప కింత యలుగం దగునే యొకయుప్పుకాల్వపై?
లోకము తల్లడిల్లు నిఁక లోఁగొనవే రఘువీర! నాకుఁగా
నీకడలి న్నినుం గొలువ నిప్పుడ వచ్చునటంచుఁ బల్కఁగన్. 113

## సముద్రుఁడు శ్రీరాముని శరణంబు వేఁడుట.

క. ఆతోయధి తనఱొమ్మున, నాతలి కీతలికి వెడలినమ్ములతో గం
గాతుంగభద్రలపయిం, జేతులు వైచుకొని రాముఁ జేరఁగ వచ్చెన్. 114

తే. వచ్చి శ్రీరామునడుగుల వ్రాలె నబ్ధి, కేలుగవ నట్టి నిజసతుల్ వ్రాల వంప
నవని నురమూన వీఁపున నమ్ములెక్కె, బొళుకుబొళుకునఁ గ్రొన్నెత్తురొలుకనపుడు. 115

దఱి ననఁ గను మిగ్గిరితన, చఱులఁ దగుల్పడినమొక్కఁజాలునఁ బొల్చెన్. 144

చ. ఇతరనగంబు లెత్తుపడియెం గపివీరులచేత నెన్నఁడుం
ధృతిఁ దను దేవదానవులు దీకొనలే రని యున్నగర్వసం
గతినొ గుహాముఖస్ఫటికకాంతిమిషంబున నవ్వుచున్నద
ప్రతిహతమైనతెంపున నృపా! కనుఁగొంటివె యిన్నగేంద్రమున్?. 145

క. హిమశిశిరమధుతపాబ్దా, గమశారదసమయసార్వకాలికభోగ
క్షముఁడై యిగ్గిరికాంతా, రములం గ్రీడించుఁ జుమ్ము రావణుఁ డధిపా!. 146

తే. కదలి యావాలమై మించఁగాఁ ద్రికూట, నగము నగమట్ల పొలుచు నన్నడుమఁగంటె
వివిధరత్నమరీచిపల్లవిత మగుచు, నతులదిగ్దంతిరదకోరకితము నగుచు. 147

ఉ. కంజవిరోధియందులది గా దది కందు దశాస్యచేతిభీ
తిం జరియింపుచుం బెదరి దిక్కు మొగంబులువోలె నేతద
ద్రిం జెఱ నున్నదిక్పతిసతీజనపంక్తులపక్ష్మలాక్షికో
ణాంజనబాష్పపాతముల నైనకళంకముగాని రాఘవా!. 148

మ. హరిదంతద్విరదేంద్రదంతిహతిచాయల్ చూప నీయద్రిగ
హ్వరమార్గంబులు చొచ్చి కొంత చని యయ్యర్కాంశుపంక్తుల్ తదం
తరగాఢాంధతమంబు పాయుపగ గానన్ లేక వేఁగున్ సుదు
స్తరవృత్తిన్ బహిరంధకారమె యడంచం జాలి వీక్షించితే?. 149

క. అని హనుమంతుఁడు దెలిపిన, వినుచున్ గిరిచెంత విభుఁడు విడిసెన్ దోడ్తో
డనె సరిగా నొకసరిగా, వనచరసైన్యములు ముంచె నడి నన్నగమున్. 150

వ. అప్పుడు. 151

చ. పెళపెళ నార్చి మల్లడిగఁ బేర్చి జవంబునఁ జెట్టుచెట్టునన్
శిలశిలఁ బ్రాఁకి పూఁబొదలు చించి హళాహళిగా ఫలావళుల్
జలజల రాల్చి వప్రమణిజాలము లూడ్చుచు వానరుల్ దిగం
తములు మ్రోయ రాయిడులు సల్పఁగ మారుతి పల్కె రామునిన్. 152

తే. దేవ! సురసిద్ధసాధ్యసాధ్వీజనంబు, చెఱలు విడిపించి పుణ్యంబుఁ జేర్చికొనుట
రాజధర్మంబునకు శేఖరం బటన్న, నలరి విభుఁ డట్ల కావింపు మనిన నతఁడు. 153

చ. చెఱ జవరాండ్ర నెల్లఁ గపిసింహ మహో! విడిపించి పంచినన్
వెఱచి పరిగ్రహింప కలవేల్పులు రావణబాధ యెంచి యం
దఱు వినువీథినుండి తమనారుల కువ్విళులూర దైత్యుఁ డి
త్తఱిఁ బడు రాముచే నలఁగు తద్భయ మంచు వచింప నయ్యెడన్. 154

సీ. ఊరించబడి వెడలి క్రేళ్లు కొంకం జూచుచు, బెదరుచుం జనులేటికోదమ లనఁగ
భీమజాంగలిక పేటీమోచనము గాంచి, తలఁకుచుం జనుపాప చెలువ లనఁగ
సముదీర్ణపంజరస్థానంబు వెలువడి, యలుకుచుం జనుముద్దుచిలుక లనఁగ
వలలకుఁ జిక్కి వెల్వడి లేచి తెక్కలుఁ, జాడించి చనుపంచచాన లనఁగఁ
తే. చెఱల విడివడి రామ జేజే యటంచుఁ, దవిలి మ్రొక్కుచుఁ దమ యథాస్థానములకుఁ
జనిరి తడయక నలుగడల్ గనుచు దివిజ, గరుడ గంధర్వ కిన్నర కంజముఖులు. 155

## హనుమంతుఁడు రామునకు రావణువిహారస్థలంబులఁ దెల్పుట.

వ. తదనంతరంబున హనుమంతుం డవ్వసుంధరాధరాధిత్యకాతటంబులం గలపంక్తికంధర విహారస్థలవిశేషంబు లెఱింగింపం దొడంగె నివ్విధంబున. 156

సీ. ఇవి వేల్పు జవరాండ్ర నీడ్చి మానము దూల, ద్రుచ్చు సంకేతంపుఁబువ్వుటిరవు
లివి గుజ్జుపుమొగంబు చివురాకుఁబోఁడులఁ, దెగి చెట్లఁ గట్టిన తెంకిపట్టు
లివి సిద్ధసాధ్యమానవతీవితానంబుఁ, గలఁచు కామాగ్రహకందరంబు
లివి చిల్వచెల్వల ప్రేంఖంగ మొనరింపఁ, జలపట్టునెలయేటిచఱులజాడ
తే. లివి కనుంగొను మెడనెడ ధవునిఁ గూడి, క్రీడ గావించు మందోదరీపురంధ్రి
చరణపంకజలాక్షాంకసాక్షులైన, నెలచలువ వెన్నెలబయళ్లు నృపవరేణ్య!. 157

క. అని హనుమంతుఁడు రఘురా, ముని కగ్గిరిఁ గలవిశేషములు దెలుపు నెడం
గనఁబడియె వారి కీగతి, నొనరఁగ దశకంఠనాశకోత్పాతంబుల్. 158

మ. తవిలెన్ రావణదాహసూచకగతిం దావాగ్ని దిక్పాలి రా
ఘవబాణార్చులు రాలు నింక నవ లంకాగోపురోత్తుంగశృం
గవిటంకంబులఁ జొకళించె నవు డుల్కల్ దైత్యవక్షంబు లి
ట్లివిగో వ్రీలు నటన్ భిదేళిమము లయ్యెం గండపాషాణముల్. 159

ఉ. అంబరవీథి దార్కొని దశాస్యలయావహధూమకేతుభా
వంబునఁ దోఁచి యంతట నవాచి నుదీచిఁ బ్రదీచిఁ బ్రాచి లే
చెంబొగ యప్పు డప్పుడమి చెల్వయుఁ గంపము నొందెఁ గూఁతు నీ
తిం బోగిలించు పంక్తిముఖదైత్యు భరింపఁగ లేమినిం బలెన్. 160

## శ్రీరాముఁడు వ్యూహము బన్నుట.

వ. తదనంతరంబునం గాకుత్స్థవీరుం డేకముత్తంబుగా నేర్పఱిచి నిఖిలవానరసేనా వ్యూహంబునకుం బార్శ్వంబున ఋషభగంధమాదననీలాంగదదుర్జయులం దదగ్రంబున దివసమణితనయుం బశ్చాద్భాగంబున భల్లూకపల్లవిభుషేణహర్యక్షులం గుక్షి

ఆ. గలిగి యదుగుదేరఁ గాహళరావంబు, భటులరవము శంఖపటహనినద
మొనసి బలియ వెడలి యింద్రజిత్ప్రముఖులు, పౌఁజు దీర్చి రొక్కబయల నపుడు.

ఆ. ఉగ్రభానుసుతుఁడు నగ్రభాగంబున, బలిముఖాధిపతులు పన్ని నడుమ
వెనుకఁ దాను గదలెవెన్నుబలంబయి, నూఱుకోట్లకపుల నగ్గలముగ. 275

క. ఇవ్వీఁకను నిరువాఁగును, జవ్వకుఁ దలపడియె నడిమిచిదు గిదియే లం
చవ్వనధిభాగయుగళము, చివ్వన నాలంక ముంచఁ జేరె ననంగన్. 276

వ. అంత. 277

క. ఒకయెడఁ దెలు పొకయెడ నలు, పొకయెడ నళిదివగయొరపు నొకయెడ నెఱుపున్
బ్రకటింపుచు సకలాశా, నికురుంబంబునకు మేదినీరజ మెగసెన్. 278

సీ. సమరవిక్రమనాట్యసంవిధానాగ్రనై, పథ్యమై కనుపట్టె భటుల మ్రోలఁ
దనబిడ్డఁ జెఱ నిడ్డదనుజు మ్రింగఁగ నుర్వి, గాఁచెనో యనఁ దోఁచె లంకమీఁదఁ
బై ముద్దవాటుగాఁ బడఁ జొచ్చె మిన్నట, సిక్తమై యలశిలాసేతువీథి
దైత్యక్షయోద్యుక్తమృత్యుయాత్రాబహిః, పటకుటీరం బయ్యె బలసి మింట

తే. నవపతాకాలతాకాననస్ఫురత్వ, రాగము నిజాంగరాగంబు రథచమూస
ముద్రశైవాలమును రామభద్రనికట, ధూపధూమంబు నైనట్టు దుమ్ము రేఁగి. 279

వ. ఆసమయంబున. 280

క. రక్షోబల మపు డార్చిన, వృక్షాయుధ మైనఁ ప్లవగవీరబలంబున్
దాక్షాయణీధవాలిక, వీక్షాక్షేపక్షమాక్షివీక్షల నిగిడెన్. 281

క. రథికులపైఁ దరు లాహవ, పథికులు కపు లెత్తఁ బుష్పఫలములు రాలెన్
బ్రధనాధిదేవతకు నవి, ప్రథమసపర్యలు నయించెఁ బార్థివుఁ డనఁగన్. 282

ఆ. దనుజవీరభటులు దాఁకి పైఁ గురిసినఁ, దోమరాసిరాశి తోఁచెఁ గలనఁ
గపులు నపుడు దన్ముఖంబుల నేలతోఁ, దోమ రాశిరాశి దోఁగిపోయె. 283

క. అందునఁ గనలి హయంబులఁ, గ్రందుగఁ బటిమి యొసఁగ గరులఁ గాలాడియు మీఁ
దం దేరులు వఱపియు శర, బృందార్చులఁ జేర్చి రొక్కబిరుసున నసురల్. 284

సీ. అవి లెక్కగొనక దైత్యబలంబు నటు గొంత, యెగిరి యాడఁగ నిచ్చి తెగువఁజొచ్చి
పెద్దగా భూదేవి పెంచి యిచ్చిన యాయు, ధంబులకలిమి దర్పంబు పెరిగి
పైఁ బడినగుఱ్ఱాలఁ బాదపంబుల మోఁది, గండోపలములచేఁ గరులఁ జదిపి
గిరులచే రథములఁ గెడపి తత్తద్వ్యూహ, నముల వారికిఁ గాలినడలు దెచ్చి

ఆ. కాలినడలు లంకపాలికిఁ దెచ్చిన, మేటిఁ గూడి యుక్కు మిగిలి తగిలి
ముంచి వంచి దంచి చించి నొంచి కలంచి, కటచి విటచి చటచి నుటచి రటులు 285

క. మునుము కొనిన రిత్తయైనన్, వెనుకం బన్నినబలంబు విచ్చె న్వచ్చెన్

